# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ౨౫, జూన్, ౧౯౨౧. | చందా సం॥ రు ౩.

సంచిక ౨౬. | | విడిసంచిక అ ౧.

## ఓమ్.

దయాజలధీ! నీ దర్శనప్రాప్తికై వేచియున్నాము. నీ స్వరూప సందర్శనము చేసినగాని మాకు సంతృప్తి లేదు. మా ధనరాసులు గాని, మా వైభవము గాని, గౌరవాధిక్యతలు గాని, మాకు కొంతయినను మనశ్శాంతిని కలిగించుట లేదు. కరుణామయా! మా చుట్టునున్న సమస్త వస్తుచయమునందును నిన్ను చూచెడు మహాభాగ్యమును ప్రసాదింపుము. మా తల్లిదండ్రులయందు, మా గురువులందు, మా తోబుట్టువులందు, మా సంతానమునందు, మా యిరుగు పొరుగు వారియందు, మా దాస దాసీ జనములందు, సకల జనులందును నీ మూర్తినే దర్శించుచు తగిన ప్రీతిని, భీతిని గల్గి ప్రవర్తించునట్లు చేయుము. మా లోపలను వెలుపలను నిన్నే మేము చూచెదము గాక! దయామయా! నీ దర్శనభాగ్యము లేనినాడు తదితర భాగ్యములెల్ల మాకు సుఖసంతోష దాయకములు గాజాలవు. కరుణాసముద్రా! నీరూప సందర్శనమును మాకు దయచేసి మమ్ము ధన్యాత్ముల జేయుము.

---

## చట్టు బ్రద్దలు చేయుము.

పనివాండ్రు నూతిని త్రవ్వ నారంభించిరి. భూమియొక్క ఒక్కొక్క పొరను భేదించుకొని లోనికి పోవుచుండిరి. ఒకప్పుడు గడ్డపార వేయుగనే సర్రున గజము లోతునకు పోవుచుండెను. మరొకప్పుడు ఒక అర్ధగజమే పోవుచుండెను. ఎట్లులయిననేమి భూమి త్రెగుచున్నది. కొంతదూరము ఎఱ్ఱమట్టి. కొంతదూరము గులక. కొంతదూరము సుద్ద. బావి మూడు గజములయినదని నాలుగు గజములయినదని సంతోషించుచుంటిమి. కాని ఒక చోటికి రాగానే గడ్డపార వెనుకకు తన్నసాగినది. గజము గాదు, అర్ధగజము గాదు, అడుగు గాదు, అరడుగు గాదు ఒక్క అంగుళము భేదించుటయే కష్టముగా నున్నది. కొట్టికొట్టి చేతులు కందిపోవుచున్నవి, గుండెలు పడుచున్నవి. కూలి గిట్టుటలేదు. చట్టు వచ్చినది, బ్రద్దలగుట లేదు. కుయ్యో మొఱ్ఱో యని పనివాండ్రు గోలపెట్ట నొడంగిరి. కాని ఇప్పుడు వెనుకకు దీసిన లాభము లేదు. ఎంత కష్టమైనను ఆ చట్టును బ్రద్దలు చేయవలెను. ఆ చట్రాయి పగిలెనా అమృతప్రాయమగు జలము పైకుబుక సాగును. సాధకా! నీ పనియు నిట్టిదే. ఎన్నియో ప్రలోభనముల జయించితివి. ఎన్నియో పాపచింతల నవలీల దూరము చేసితివి. ఎన్నియో శోధనలకు నీవు తాళితివి. సాధన మార్గమున చాల వరకు సాగివచ్చితివి. కాని యిప్పుడొక కఠినశోధన యెదురుకొన్నది. వెనుక పడిన శ్రమ యంతయు నొక యెత్తు. ఇదియొక యెత్తు. ఇదియొక చట్రాయివంటి శోధన. ఇంతవరకు వచ్చి ఆగితివా వెనుక చేసిన పాటంతయు వమ్మగును. ప్రతి మనుష్యుని ఏదోయొక పాపము విశేషముగా బాధించును. అతని మనస్సు ఈ విషయమున మాత్రము మెత్తపడును. తదితర విషయముల మహామహీధరమువలె స్థిరమై యుండును. సాధకా! ఓర్పుతో ఈ ప్రలోభమును అతిక్రమింపుము. ఎంతకాలము నీవు పోరాడవలెనో తెలియదు. కాని ఈ చట్టు బ్రద్దలాయెనా ఆనందామృతమును గ్రోల గల్గుదువు. ఈశ్వరదర్శన భాగ్యమును పొందుదువు. కొట్టుము, చట్టును ఓర్పుతో బ్రద్దలు కొట్టుము.

పా. స.

---

# జాతీయమత విధానములు, హైందవాదర్శము.

—:o:—

(శ్రీ) టి. యల్. వాస్వానిగారు, ఎమ్. ఏ.)

హెచ్. జి. వెల్సు అను సుప్రసిద్ధాంగ్లేయ గ్రంథకర్త నూతనముగ సంఘమే తన జీవితకర్మమని చెప్పుచు ప్రస్తుత నేటి యంతయు యొక శతాబ్దమున కావల మొదటి సాంఘికవత్సరములు విద్యకొఱకు ప్రత్యేకింపబడునని సూచించుచున్నాడు. ఒక శతాబ్దానంతరము జరిగిన జరుగగలదను వెల్సుగారి యూహ శతాబ్దములకు బూర్వమె యార్యావర్తమున మహాసత్యమై వెలసినది. ఏలనన బూర్వము మానవ జీవితమున మొదటి సాంఘికవత్సరములు విద్యకొఱకు విడిచిపెట్టబడినట్లు మన గ్రంథములయందు చదివియుంటిమి. సత్యమార్గములలో బ్రతినాయకుడు, యిరువది దేశములు బ్రహ్మచర్యాశ్రమమున విద్యార్థియై యుండెడివాడు. వెల్సుగారి ౨౦౨౦ వ సంవత్సరమందలి సంఘపటమున మరియొక ప్రధాన దృశ్యము, ఆయన పరమణామట. హిందూదేశము పూర్వకాలమున నాయకులపై దన సంపదను వెచ్చపెట్టి యుండలేదని మన మెరుగుదుము. వెల్సుగారింకను బాగుగ నొక్కి చెప్పెడి మరియొక విషయము గలదు. పరవర్తిత సంఘమునందలి బాలుడు తన రాజ్యము యొక్కయు తన సంఘము యొక్కయు తన ప్రజల యొక్కయు జ్ఞానమును బెరుగును. తన పూర్వులనుభవించిన కష్టముల యొక్కయు వారు పొందిన విజయముల యొక్కయు నాగరికతలపై గనిపెట్టుకొనిన పద్ధతుల యొక్కయు కథలను తెలిసికొని కాదు జ్ఞానమును బెరుగుట. కాని తన ప్రత్యేక జాతి లేక పరగణా యేమిచ్చెనో యిచ్చుచున్నదో ప్రాపంచిక సామాన్య సౌఖ్యమునకై యేమి యీయగలదో దానిని తెలిసికొని జ్ఞానమును బెరుగును. ఈ ప్రాపంచిక దృష్టి చాలవరకిప్పటి విద్యావిధానమున లేనేలేదు. విద్య విశాలమై మానవ సామాన్యమై చూపట్టవలెను. కాని పశ్చిమదేశములలో పెక్కుచున్నట్లు సంకుచితమై ప్రత్యేక జాతీయము గారాదు. మానవత్వము యొక్క జీవితమును భాగ్యవంత మొనర్చుటకు బ్రతిజాతియు తన విశిష్టసేవ జేసి తన యీవి నొసంగవలసియున్నది. నిజమగు విద్య విద్యార్థియందీ జ్ఞానమును ప్రబోధించి దురదృష్టవశమున నేడు ప్రాముఖ్యత జెందిన అహం జాతీయత (స్వార్థపరత) యొక్క మానసిక ప్రవృత్తుల నడంచును.

పశ్చిమమున జాతీయ ప్రజా ప్రభుత్వము వికాశితమగుచుండెను. కాని మానవత్వ గౌరవము తగ్గుచుండెను. నిశ్చయముగా మానవత్వాదర్శము పశ్చిమ దేశముల మాటిమాటికి కడగద్రొక్కబడుచున్నది. సౌవర్ణాధికార వ్యామోహముల బడి పాశ్చాత్యులు మానుష గౌరవము నడగద్రొక్కుచున్నారు. అభివృద్ధి అగును. దాని యుద్దేశము ధనదేవత. భగవానుడు కాదు, ఆక్రమణ పాలనముల యొక్క సహజజ్ఞానము. ఇందే పాశ్చాత్య దేశముల పాపము. ప్రాచ్యమున పశ్చిమము తన సమర్థతను రుజువుచేసినది. పశ్చిమము తన కళయందును భాషాజ్ఞానమందును దప్ప ఇతర విషయములందు ప్రాచ్యముతో సాటుపూరించ గనుపరుపలేదు. పశ్చిమ జాతీయత లన్నియు అది కొరకు విధానముతోడను స్వార్థగర్వముతోడను రోగభూయిష్టములై యున్నవి. ప్రాచ్య మిప్పుడు పూర్ణముగ పశ్చిమము గానలేనని భయపెట్టుచున్నది. అదియే మన కిప్పుడు రానున్న యాపద. మన జాతీయతయే మనలను బాధించునని భయముగుచున్నది. మన జాతీయ సందర్భము పవిత్రము చేయబడవలసి యున్నది. దాని సాధ్యాత్మకముగ మార్చవలసి యున్నది. కేవల రాజకీయ సందర్భము మన హిందూదేశమును గాని దాని నాగరికతను గాని కాపాడజాలదు. మానవత్వాదర్శముచే నుద్దీపితమైన సందర్భమె మన జాతికి నేడు కావలసియున్నది. హిందూ స్వరాజ్యము మరియొక సంకుచిత జాతీయ విధానము గాగూడదు. హిందూదేశము మరియొక మారు మానవసామాన్య నియమముల నాలోచించి పలుకవలయును. పశ్చిమమునుండి మనకు వచ్చియున్న బాహ్యబాధాకర వర్తకరూపమగు నాగరికత యొక్క పందెమును గెలుచుటకు సాధనము నిశ్చయముగా మానవత్వ గౌరవమునుండి పెరుగు సత్యపూర్ణ దార్శ్యము నంగీకరించుటయే. పాశ్చాత్యుల యొక్క సైన్యములును, దౌర్జన్యమును మిమ్ములను చాలమంది నాకర్షించెననుట దురదృష్టవశమున కొంతవరకు సత్యమె. పాశ్చాత్యుల మొఱనువిధానముల నుపయోగింపక స్వరాజ్యము రాదని నమ్మెడువారును కొందరుండవచ్చును. దౌర్జన్యమును నుంకించుట, అమర్యాద నింద అసహనము ననునవి యీ మధ్య మనలో గన్పడెననుటయు సత్యమె. ఆ మార్గమున స్వేచ్ఛలేదు గాని హిందూదేశము యొక్క నాశనమున్నది. పారమార్థికత్వ దేవతను లేవనెత్తుట కాత్మ యొకటి హత్య చేయబడునో అప్పుడు స్వేచ్ఛ లేదు. జయముకొఱకైన నేటి పోరాటమును మానవత్వము యొక్క శక్తివంతమైన భావోద్రేకము మాత్రమె యుజ్జీవింపజేయగలదు. స్వేచ్ఛా సంపాదనము శక్తిని దౌర్జన్యమునకు వినియోగించుట వలన గాదు కాని యోపికతో బాధను సహించుటవలనను త్యాగము చేయుటవలనను నగును. ఆత్మయందు సాధువులైనవారే స్వేచ్ఛా రాజ్యమున బ్రవేశింపగలరు.

గూ. స.

---

# రోలెండు, లినెను.

—:o:o:o:—

## జె. హేమ్సుగారి ధర్మప్రసంగములోని భాగము.

ప్రపంచమున నేడు నివసించు మహనీయులలో నెల్ల యుత్కృష్టతము డెవ్వరను విషయమును గూర్చి యీయుదయము నుపన్యసింప దలచితిని. మిత్రమండలి ప్రధానమంత్రు లెల్లరు నాదర్శప్రాయులని రెండేండ్ల క్రితము వఱకు నొక యభిప్రాయము వ్యాపించియుండెను. కాని వీరి ప్రతిభ తాత్కాలికమైనదే గాని శాశ్వతముగ నిలుచునట్టిది కాదని చెప్పవచ్చును.

ప్రపంచములోని మహనీయులలో ప్రథమమున నేను ఫ్రెంచి దేశస్థుడగు రోమెయిను రోలెండును పేర్కొందును. పందొమ్మిదియవ శతాబ్దమున నొక గొప్ప ప్రవక్త యని పేరువడసిన లియోటాల్స్టాయి యంతటి ధర్మమూర్తి గాకుండినను అతని లక్షణములను కొన్నింటిని రోలెండు కలిగియుండెను. టాల్స్టాయి వలె నీతడును ఆడంబర రహితుడు. ప్రేమ సౌభ్రాతృత్వము ప్రాపంచిక సూత్రములను గ్రహించి రోలెండు సర్వదా ఆధ్యాత్మికానర్ఘముల బొందుటయందు నిమగ్నుడైయుండెను.

యుద్ధము తలచూపుటకు పూర్వమే సంభవింపనున్న విపత్తును గూర్చి యుండుగ సూక్ష్మదృష్టితో పరికింపగలిగిన కొలది మందిలో రోలెండొకడు. కవులను, గాయకులను, చిత్రకారులను, పండితులను, సామాన్యులను, వృద్ధులను, బాలురను, ఎల్లరను చేర్చుకొని వారికి పవిత్రాదర్శములను, జాతీయతా సూత్రములను కలుపుచుండువాడ. అతడు జీన్ క్రిస్టఫీ యను నొక నవలను వ్రాసెను. ఫ్రెంచివారి యాచారములు జర్మనులకు తెలియుటకును, జర్మనుల యభిప్రాయములు ఫ్రెంచివారికి తెలియుటకును, యిరువురను అన్యోన్య మైత్రిని పెంపొందించుటకును అతడా నవలను వ్రాసెను. యుద్ధము సాగెను. ప్రస్తుతము అతడు అందఱిని తమ యాయుధముల మాల వేయుడనియు, భగవానునియందే మనస్సుల లీనము జేయవలెననియు, మఱల ప్రబోధించుచుండును.

యూరోపులోని నేటి నాగరకతయు, జ్ఞానమును రోలెండు ప్రబోధములవలననే గలిగినవి గాని యుద్ధమునుండి మేలు గ్రహింప నాశించిన ఫాషు, క్లెమెన్సో, లాయిడుజార్జి మున్నగువారి వలన గాదని స్పష్టముగ జెప్పవచ్చును. చివరవఱకు రోలెండు తన లక్ష్యమును విడనాడినవాడు గాడు. అతడు సూక్ష్మ కార్యముల నొనర్పగలవాడు, నొనర్పింపజేయువాడు. అత డెప్పుడు నూతన మార్గములనే త్రొక్కువాడు. అతడు విప్లవములకు నాయకుడుగ నుండదగినవాడు కాడు. అతని జీవనమే యిందులకు తార్కాణము.

రోలెండు తరువాత నాకు స్ఫురించునది రుష్యా దేశస్థుడగు నికొలై లెనెను పతిత్రినాముకు. ఇతడు ౧౮౭౦ వ సంవత్సరము ఏప్రిలు ౧౧ వ తేదినాడు జననమొందెను. ప్రారంభమునుండియు అతనికి సాంఘిక సమత్వమునందు విశ్వాసముండెను. పెట్రోగ్రాడు విశ్వవిద్యాలయమునందు విద్య నభ్యసించుచుండు కాలమున నతడు "రుష్యలో క్యాపిటలిజము చరిత్ర" యను పేరుతో నొక గ్రంథమును రచియించెను. నాటి సాంఘికవాద నాయకులలో నొకరి గ్రంథమును జూచి "ఎప్పుడో ఒకప్పుడీ యువకుడు ముప్పునకు కారకుడగు" నని తెలిపెను. కార్మిక స్వేచ్ఛాసంఘముల నెలకొల్పినందుల కతడు దేశమునుండి వెడలగొట్టబడెను. క్రమముగ నతడు యూరోపుఖండము సంచరించి తన సిద్ధాంతముల వ్యాపింపజేసి రుష్యా విప్లవమునకు వ్రేళ్లు నాటెను. ౧౮౯౫ వ సంవత్సరమున ప్రజాసాంఘికవాద పక్షమును స్థాపించి బోల్షివిక ఉద్యమమును విజృంభింపజేసెను. అతడు జనసామాన్యము పక్ష[illegible]ంచి ధైర్యముగ నిలుపబడుచుండెను. ౧౯౦౫ వ సంవత్సరమునుండి రుష్యను విప్లవోద్యమము మరల వ్యాపింపజొచ్చెను. తరువాత సంవత్సరమునందు నేరస్థులకు విముక్తి కలిగినపుడు లెనిను స్వదేశమునకు వచ్చెను. పిమ్మట నూతన జీవనము నొక పత్రికకు ప్రధాన సంపాదకుడుగ నుండెను. ప్రతికూల పరిస్థితులు ఉద్భవిల్లెను. అందుచేత నతడు దేశాంతరములలో కొంతకాలము నివసింపవలసివచ్చెను. యుద్ధము ౧౯౧౪ లో ప్రారంభమైన తరువాత స్వదేశమునకు రావలచియుండినను, విదేశములలో నతడనేక కష్టములబడెను. కష్టముల నెదుర్కొని స్విట్జర్లెండు సాంఘికవాదులతో నొడంబడిక జేసికొని యెట్టకేలకు స్వదేశము చేరెను. అప్పటినుండి అతడు ధనస్వాముల ప్రాబల్యమును తగ్గించి రుష్యాలోని విప్లవకరమగు స్థితి కెంతయేని కారకుడయ్యెను. జనసామాన్య నాయకుడుగ గాని, ప్రధాన కార్యనిర్వాహకుడుగ గాని, సోవియటు ప్రజాస్వామ్య సంస్కర్తగ గాని లెనిను సమయానుకూలమును బట్టి ప్రవర్తించువాడు. అతడు దినమునకు ౧౫ గంటలు మొదలు ౧౮ గంటలవఱకు పనిచేయుచుండును. అతడును, అతని భార్యయు, రెండు చిన్నగదులలో సామాన్యులవలె కాలక్షేపము చేయుచుందురు. అతడెల్లప్పుడును పని చేయుచుండునే గాని ఒక్క నిముషమైనను వృథా చేయడు.

ఆంధ్రపత్రిక.

---

# సమాచారము.

ఆంధ్రదేశమందలి గ్రంథాలయముల సంఖ్య ౧౯౧౪ సం॥ మొదలు ౧౯౧౯ సం॥లోగా ౧౪౯ నుండి ౫౫౩ కు పెరిగినది.

లాహోరు నగరములోని వితంతు వివాహసహాయక సభవారు ఈ సం॥ మే మాసములో ౭౩ వితంతూద్వాహములు గావించిరి. ఈ సం॥న ఇప్పటికి వారు జరిపి[illegible]వివాహములు ౯౪.

స్టాకహోములో ప్రసంగించుచు రవీంద్రనాథ ఠాకూరుగారు ప్రాచ్య పాశ్చాత్య సమన్వయమె తమ జీవితములోని ముఖ్య కృషి యని తెలిపిరి.

ప్రొఫెసరు గానుమూర్తి గారికి పిఠాపురవాసులు ఈ నెల ౧౭ వ తేదిన బంగారు పతకము బహుమతిగా నొసంగిరి.

ఢక్కా విశ్వవిద్యాలయము జూలై ౧ వ తేదినుండి తెరువబడును.

వంగదేశమందలి డిస్ట్రిక్టుబోర్డు లన్నిటికి తమ తమ యధ్యక్షుల నెన్నుకొను అధికార మీయబడెను.

సైనిక విషయముల విచారించుట కేర్పడిన సంఘము నెదుట తాము సహాయ నిరాకరణావలంబకు లగుటచే సాక్ష్య మీయజాల మని మహాత్మ గాంధిగారు చెప్పిరి.

కట్టమంచి రామలింగారెడ్డి గారు మైసూరు స్థానమునుండి విశ్రాంతి గైకొనిరి. ఇక చెన్నపట్టణము వాసస్థలముగా జేసికొని రాజకీయ రంగములో ప్రవేశింతురట.

తిలక స్వరాజ్యనిధికి బొంబయిలోని బాటీయా వర్తకుడగు వెల్సి లక్ష్మీశ్రీ గారు ౫౦ వేలను, మరియొక లక్ష్మీపుత్రుడు సేఠు ఆనందీలాల్ పొద్దారు గారు రెండు లక్షలను ఇచ్చిరి.

VIRESALINGAM THEISTIC LIBRARY
NO..............
RAJAHMUNDRY

సత్యమేవజయతే.

# ధర్మసాధని

శనివారము, జూన్ ౨౫, ౧౯౨౧.

## బిడ్డలు—నేరములు.

—:౦౦౦:—

బెంగాలు గవర్నమెంటువారు బిడ్డల నేరములను గూర్చి యొక శాసనము చేయుటకు ఆలోచించుచున్నారు. ఇప్పటి చట్టము ప్రకారము నేరములు జేసిన పసివాండ్రు కఠిన దండనల పాలగుచున్నారు. ఈ క్రొత్త శాసనము ఆంగ్లదేశమున గల చట్టము ననుసరించి యుండును. ఎట్టి నేరము చేసినను, ౧౬ సంవత్సరములకు లోబడిన వయస్సుగల బాలురకు మరణదండనగాని, ద్వీపాంతర వాసము గాని, కారాగృహవాసము గాని, విధింపబడ గూడదనియు, అట్టి నేరస్థులందరు దండన విధానమునకు గాక ప్రత్యేక విద్యావిధానమునకు లోబరుపబడి సంస్కరింపబడవలెననియు, అందునకు సంస్కరణ విద్యాలయములు, పారిశ్రామిక విద్యాలయములు అను రెండు రకములయిన పాఠశాలలు నివాసగృహములతో స్థాపింపబడవలెననియు నూతన శాసనము యొక్క యుద్దేశము. స్వగృహములు లేక స్వేచ్ఛగ నెచ్చట బట్టిన నచ్చట తిరుగుచు చెడిపోవు బిడ్డలు పారిశ్రామిక విద్యాలయములకు పంపబడి వారికి తగిన చేతిపనులు నేర్పబడును. 1908 వ సంవత్సరమునండి యిట్టి శాసనము ఇంగ్లాండు దేశమున గలదు. తమ దేశమున నున్న శాసనము ననుసరించి యిప్పటికైన దొరతనము వారు మన దేశమునను ఒక శాసనము నిర్మింపబూనుట సంతోషకరము.

పిల్లలు ఏపాపము చేసినను అది సంరక్షకులదె యని మన దేశమున సామాన్యముగ చెప్పకొనుచుందుము. అజ్ఞానదశయందుండి యుక్తాయుక్త వివేచనాశక్తి లేక బిడ్డలు చేయు తప్పులు తప్పులా? అవి వివేకవంతులకు తప్పులె. కాని యవి బిడ్డలకు తప్పు లెట్లగును? తెలియక చేసెడి నేరములకు వారు శిక్షింపబడుట కంటె విపరీతము మరెద్ది యుండగలదు? బిడ్డల నేరములకు వారి సంరక్షకులు శిక్షింపబడుట న్యాయము. క్రమపద్ధతులయందుంచి పెంచుచు బిడ్డలు ఏ నేరములు చేయకుండ జాగ్రత్తపుచ్చుకొనవలసిన బాధ్యత పెద్దలయందు గలదు. బిడ్డల సంరక్షణ, అభివృద్ధి విషయములలో, తల్లిదండ్రులు, ప్రభుత్వము వారు మంచి శ్రద్ధవహింపవలసి యుందురు. రాబోవు శాసనము ఈ బాధ్యతను గుర్తించుట యెంతయు సమంజసము. తల్లిదండ్రుల శ్రద్ధ యెంతటి యుత్తమ చారిత్రులనైన నుద్భవిల్ల చేయగలదు. తాను అమెరికా దేశాధ్యక్షుడు అయినపిదప, తాను పొందినట్టి, పొందనున్నట్టి యౌన్నత్యమున కంతకును తన మాతృదేవతయె కారణమని లింకోలన్ మహానీయుడు నుడివెను. తన తల్లియొక్క ముద్దు తనను చిత్రకారునిగ జేసెనని బెంజమిన్ వెస్టు అను గుణశాలి చెప్పకొనెను. భగవతీదేవి విశాల హృదయము నుండియె విద్యాసాగర సుపుత్రుడు జనించెను. ఈతీరున సద్వర్తనులై ఘనతవహించిన మహాపురుషు లెందరో గలరు. ఉచిత శిక్షణము బిడ్డల కబ్బినచో వారు తప్పక మంచి శీలము, అభ్యున్నతి బడయగలరు. జననీజనకుల వలెనె ప్రభుత్వమును బిడ్డల యోగక్షేమముల కొరకు కృషి సలుపవలసి యుండును. బిడ్డల యభివృద్ధిని క్రమ మార్గమున నిర్వహించుటకు దొరతనము వారు ఇప్పుడు చేయు ప్రయత్నము దేశీయుల యామోదమును బడయుననియు, దేశమందంతటను వ్యాపించుననియు నమ్ముచున్నాము.

కారాగృహములు విద్యాగృహములుగ మారిన చాల మేలు కలుగును గాని మన దేశమున విద్యాగృహములు చాలవరకు కారాగృహములుగ నుండుటచే ఈమార్పువలన కలుగవలసినంత మేలు కలుగజాలదని మేము తలంచుచున్నారము. మన విద్యాలయములందు ప్రస్తుతము అమలులో నున్న కఠిన దండనలు, నిర్బంధపద్ధతులు తొలగింపబడి వాని స్థానమున ప్రేమ స్వాతంత్ర్య సూత్రముల ననుసరించు నియమములు, శిక్షణము స్థాపితములు కావలయును. విద్యాలయముల సంస్కరణమునకును శీఘ్రముననె ప్రయత్నములు జరుగు గాక!

——

బ్రాహ్మసమాజికులు—జాతీయోద్యమము:—

ఇటీవల విజృంభించుచున్న జాతీయోద్యమము సాంఘిక విద్యా సంస్కరణములతో గూడి యుండుటచే, చాలకాలమునుండి తన్నిమిత్తము పాటుపడుచున్న బ్రాహ్మసమాజికులలో కొందర నాకర్షించి అందు తమ పాలు నిర్వహింప బురికొల్పుచున్నది. బరంపురమున స్థాపింపబడిన జాతీయ విద్యాలయమునకు శ్రీయుత నాభి జగన్నాథరావు బి. ఏ., బి. ఎల్. గారు ప్రధానోపాధ్యాయులుగ నుండి పాటుపడుచున్నారు. వారి తమ్ముడు, శ్రీయుత నాభి రామకృష్ణరావు బి. ఏ. గారు అందుపాధ్యాయులుగ నుండి వారికి సాయపడుచున్నారు. రాజమహేంద్రవర జాతీయ విద్యాలయమునకు ప్రధానోపాధ్యాయులుగ నుండుటకు శ్రీయుత తల్లాప్రగడ ప్రకాశరాయుడు ఎమ్. ఏ. గారు సమ్మతించిరని ఆంధ్రపత్రికా ముఖమున తెలిసినది. జగన్నాథరావుగారు, రామకృష్ణరావుగారు, ప్రకాశరాయుడుగారు-ముగ్గురును ఆంధ్రదేశ బ్రాహ్మసమాజికులలో కేవల పట్టపరీక్షల మూలముననే గాక, ఉదారత, సరళత, శాంతము మున్నగు గుణముల వలన నధికులుగ పరిగణింపబడుచున్నారు. ద్రవ్య మార్జించుట కెంతయు నవకాశము కలిగియు ధనాపేక్ష విడిచి యీ ముగ్గురు గావించిన త్యాగము బ్రాహ్మసమాజమునకు ఘనత దెచ్చుచున్నది. విద్యావిషయమున వీరు సల్పు కృషి ఫలించి దేశీయులకు మార్గదర్శకముగ నుండగలదని విశ్వసించుచున్నాము.

———

మృతులైన వారితోడి సంభాషణా ఫలము:—

కృష్ణాపత్రిక యీ క్రింది వృత్తాంతము ప్రచురించుచున్నది.

" జర్మనీలో నొక పట్టణమున ఒక్కమారుగ నొక కుటుంబములోని ౧౦ మందికిని వైరాగ్యపుపిచ్చి యెత్తినది. తండ్రి, తల్లి, ముగ్గురు కొడుకులు, ఇద్దరు పెద్దకుమార్తెలు, నలుగురు పిల్లలు—ఎల్లరు ఐహిక విషయముల యెడల విముఖులై తమ దుస్తులను, పరుపులను, బల్లలను, భోజనపు సామానులను అన్నిటిని తగులబెట్టి తుదకు చంటిపిల్లలను గూడ అగ్నిహోత్రున కర్పింపబోయిరి. అంతట చుట్టుప్రక్కల వారందరు వచ్చి శిశువులను సంరక్షించిరి. పోలీసువారీ కుటుంబమునంతను బట్టుకొని పోయి పిచ్చి ఆసుపత్రిలో బడవేసిరి. వీరు కొంత కాలమునుండి మృతులైనవారితో సంభాషణలు ప్రారంభించి తుదకిట్టి మతిభ్రమణమునకు పాలైరని తెలియుచున్నది."

———

ఇతరోద్యమములు మూలబడుట:—

సహాయ నిరాకరణోద్యమములో నితరోద్యమములు మూలపడునట్లు కనబడుచున్నవి. క్రొత్తది యగుటలోనే కొంత వింత యున్నది. క్రొత్త యుద్యమము నందున్న విశేషమును స్వీకరించుట కర్తవ్యమె గాని సమన్యములని యిదివరకు గ్రహింపబడిన యుద్యమముల పట్ల నుదాసీనత తగదు. గ్రంథాలయోద్యమము నెడ నిప్పు డేర్పడిన నిరుత్సాహమునకు విచారించుచు తదుద్యమ నిర్వాహకుల హెచ్చరించుచు శ్రీ చెరికాని లచ్చారావుగారు పత్రికలకు వ్రాసిరి. ఉద్యమములన్నియు పరస్పర సంబంధము కలిగియుండును. క్రొత్తది వచ్చెగదా యని ప్రాతవి విడుచుటకు వీలు లేదు. ఎప్పుడును క్రొత్తది చూచి మురియుట పసిపిల్లల లక్షణము. శ్రీ లచ్చారావుగారి హెచ్చరిక గ్రంథాలయోద్యమ నిర్వాహకులకే గాక మిగిలిన యుద్యమములు నడపు వారికిని లాభకారిగ నుండగలదు.

———

సహగమనము:—

ఈ నెల మూడవ తేదిన సాగ్రజపూరు నందు సహగమనము జరిగినది. భర్త నసింగి. ౬౫వ యేట మరణించెను. కళేబరమును చితిపైనుంచి బంధువులు గృహమునకు తిరిగివచ్చిరి. ఆతని ౨౫ సం॥ల ప్రాయముగల భార్య మామూలుగ బయటికి వెళ్ళి ఎంతసేపటికి ఇంటిలోనికి రాలేదు. వెదుకగా, శ్మశానమున భర్తతో చితిపై తగులబడుచుండెను. ఇట్టి వార్తల ద్వారమున హిందూ నారీమణుల పాతివ్రత్యము వెల్లడియగుచున్నదని కొందరు వాదింతురు. స్వతంత్రజీవనము చేయుటకు సమర్థులైన స్త్రీల విషయమున నీవాఖ్య వర్తించును గాని తదితరుల సాహసమునకు కారణము వారి యసహాయస్థితి, నిరాశ అయియుండవచ్చును గదా ?

———

గౌరుగారి వివాహశాసనము:—

బెంగాలు గవర్నమెంటువారు బెంగాలు కాంగ్రెసు కమిటీవారిని గౌరుగారి అంతర్జాతీయ వివాహశాసనమును గూర్చి అభిప్రాయము తెలుపగోరిరి. వారు నీ రోజులలో ప్రతికూలురుగ నుండరనియె నమ్మదగి యున్నది. కాని యీ శాసనము దేశీయులందర కొరకు చేయబడబోవు నొక నిర్బంధశాసనము కాదు. అందునకు ఎవరి యాక్షేపణ అడ్డురాకూడదు.

———

## చెడుగును మంచికొరకె.

———:o:———

శ్రీమతి కోటికలపూడి సీతమ్మగారు, కందుకూరి వీరేశలింగము పంతులుగారి జీవితము పద్యకావ్యముగ రచించి ప్రచురించిరి. వెల రు ౧-౦-౦. వలయువారు సీతమ్మగారి పేర పుత్తాపురమునకు వ్రాయవలెను. వారి మృదుమధుర శైలిని పాఠకులు గ్రహించుటకు గ్రంథమునుండి ఈ క్రిందిపద్యముల తీసి ముద్రించితిమి:

తే॥ ధైర్య మా బాలునికిఁ గొంత తక్కువగుట
జనకు నెదుట భయంబు విస్తారమగుట
మఱియు నొండురులవి, భేదమతములగుటఁ
గలిసి వారికి నెడబాటు కలుగఁ జేసె

తే॥ అంత నొక్కయుప్పు డా బాలకుఁడు తల్లి
దండ్రులందు గల్గు దయను గోసి
దుఃఖ జలధిలోన దుమికి యీదుచుఁ బోయెఁ
బాప మిరువదేండ్ల ప్రాయమునను.

తే॥ పోయి బాల్య వివాహంబు పొందుగాను
జరుపుకొనియును బాలక జనకుల నెడఁ
బాయవలసిన పనికి నా బాలకుండు
చింతపడు నిప్పటికిఁ గూడ స్వాంతమందు.

క॥ ధీరస్వాంతుండగుటను
గూరిమితోఁ బెంచినట్టి కొడుకుఁ దనఁ బాయన్
గోరక లడఁచుచుఁ దండ్రియు
దారతఁ దలపోసెనిట్లు తన మదిలోనన్.

ఉ॥ బాలుఁడు నన్ను బాయుటయె
బాగుగఁదోచె మదీయచిత్తమున్
జాలఁగ బీదలై పొగులు
సాధుజనంబుల రక్షణార్థమై
యోలిని నిచ్చివేయుటకు
నొప్పగు దీని నెంఱి యుండిమే
పాలితభక్తుఁడా పరమ
పావనుఁ డీవని చేసెనేమొకో.

క॥ అని తలఁచి శాంతినొందెను
మనమునఁ గల చింతవిడిచి మహానీయుండై
ఘనులకు నైహిక బంధము
లనఁగఁ దృణప్రాయముగుచు నవలీలఁ దెగున్.

తే॥ ఠిండ్లియైన పిదపఁ బ్రియజనకులఁ గాంచ
వచ్చి బాలఁ డమల భావమునను
దనకుఁ దగిన పనిని దయతోడ నిప్పింపుఁ
డనుచు వేఁడె జనకు నాదరమున.

ఉ॥ పెంచిన మోహము న్విడువఁ
బూను టసాధ్యము గాన నేరికిన్
మంచితనంబు గల్గిన కు
మారుని కప్పుడు వృద్ధి వేగమె
యంచితమొప్ప నేపని స
మాదర పూర్వముగాఁగఁ జూపెఁ దా
మించినప్రీతిఁ దండ్రియటు
మెల్లఁగ నాతఁడు వృద్ధినొందెఁగా.

సీ॥ ఈరీతి సుతునితో నెడబాటు గలిగిన
చింత వేవేగమె చెదరఁగొట్టి
పిమ్మటఁగూడఁ దాఁ బేర్మితోడుతఁ జెన్న
పురవరంబున నె కాఁపురము జేసి
తత్పురంబునఁ గల ధన్యాత్ములెల్లరు
సభలెల్లవేళల జరుపుకొనఁగఁ
దగుమందిర మొకండు దయతోడ గట్టించి
ధర్మార్థముగ దాని దానమిచ్చి
మరియు భర్తృహీనలకుఁ బ్రేమమున నొక్క
యాలయము వారిసంరక్షణార్థముగను
బ్రిమదమునఁ గట్టియిచ్చి తా విమలమతిని
నలరుచుండె వీరేశలింగాఖ్య వరుఁడు.

———

## మద్యపాన నిషేధము.

———:o:o:o:———


నాయల్పావునం గల మహమ్మదీయ సోదరులెల్లరు తమ ప్రార్థనాలయమున సభ గూడి, మద్యపాన నిషేధమును, చర్చించి, తమ మతానుసారము త్రాగుడును ఖండించి, ముసల్మాను లెవరు గాని, మద్యసేవనలు చేసినట్టయిన తమ సంఘమునుండి వెలివేయబడునని దిట్టమయిన కట్టుబాట్లు చేసుకొని యున్నారు. యిది యెంతయు శుభసూచకము. ఈపుర హైందవసోదరుల కాదర్శము. మరియు, అవశ్యమాచరణీయము. ఆర్థిక, నైతికాభివృద్ధికి మూలము.

మద్యపాన మాంసభక్షణ నిషేధమును గూర్చి గ్రంథముల దిలకించియు, నిమ్నజాత్యభివృద్ధికి పాఠశాల నెలకొల్పియు, అహింసా పవిత్రమె పరమ ధర్మమని కరపత్రికలు ప్రకటింపుచున్న ఈ పురవరార్య సమాజ ప్రధానులు, మద్యవిక్రయము చేయుట చేత, తమ లోకోపకార కార్యములకు ఆటంకముగా నుండునే యని యూహించి సమత్వమును వహింతురుగాక.

పురవాసి.

———

# Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము .సిలెండరు' వాచీ నిక్కెలు

| | |
|---|---|
| వెండిది 12" సైజు | రు. 6-8-0 |
| డిటో 10" సైజు చిన్నది | 9-0-0 |
| రాత్రులు చీకటిలో కన్పించు „ రేడియమ్" చేతి గడియారము | రు. 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | „ 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | „ 25-0-0 |

## చలువ జోళ్లు.

——($)——

| | |
|---|---|
| నాలుగు అద్దములు గల ముబ్బురంగు జోడు | రు. 6-8-0 |
| డిటో. రెండవ రకము | „ 5-0-0 |
| డిటో. క్రోగ్రాఫిక్ అద్దములు | „ 7-0-0 |
| ప్రక్కలను „ వల్కనైటు" బిళ్లలును ముబ్బురంగు అద్దములును గల "లారెన్సు & మేయో" కంపెనీ వారి "Amulet" | „ 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—పత్రము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి

స్త్రీలకు గలుగు బహిష్టుకాలపు బాధలు, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, పసుపు రోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, మూత్రకాఠాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ సంబంధ వ్యాధులకు కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటము, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహోచ్ఛ్రాయముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీ వెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజాపూరు.

5. సర్వనొప్పుల సంహారి:—ఈ తైలము కొంచము చరమిన మొదల చేతులు, కాళ్లు, కీళ్లనొప్పులు, నులుపు, రొమ్ముత్రనొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, పక్కనొప్పి, నడుమునొప్పి, మూత్రకనొప్పి, పార్శ్వవాయువు మొదలగు అనేక విధములయిన నొప్పులను అతిశీఘ్రముగా గుణపరచును. సీసా 1 కి వెల రూ. 1, 1 టి మొ. 3 సీసాలవరకు వి. పి. శెలవు అ. 8 ప్రత్యేకము.

6. సుగంధ కుంతల తైలము:—ఈ తైలమువల్ల తల వెంట్రుకలు, మీసము, కనురెప్పలు, అతిబాగుగానున్ను, నల్లగానున్ను పెరుగును. కన్నులకు చల్లగాయుండును. సకలమయిన కండ్లనొప్పులను తలనొప్పులను తొలగించును. యెఱ్ఱ వెంట్రుకలు నల్లనగును. వెంట్రుకలు రాలకుండా పెరుగును. కన్నులకు ప్రకాశముయిచ్చును. వెల బుడ్డి 1 కి అ 8, వి. పి. శెలవు 2 సీసాలవరకు అ 8 ప్ర.

7. నేత్రబిందు:—కండ్లనొప్పి, కండ్లపోటు, కండ్లలోనుండి నీరు కారుట, రేచీకటి, పీశకట్టుట, మాంసము పెరుగుట, పువ్వు పడియుండుట, కండ్లగుంటలు, కండ్లదురుపు, కండ్లమరద, కండ్లు పొగ చూరినట్లుండుట, కనుబొమల నొప్పులు, వీటిని గుణపరచును. చదువువారికిని యెక్కువనున్న చూపు దూరపార్శ్వలో వుండువారలకును అతి విమర్శమైన ఔషధం. ఈమందు వుపయోగము చేయువారలు ముక్కుద్దము వేసుకోవలసినది అనావశ్యము. సీసా 1 కి వెల అ 8, 1 మొ 6 సీసాలవరకు వి. పి. శెలవు అ 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒక వార్త ము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 4 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు ...

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రీరురోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాప్రసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

41, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును, తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవస్వామి (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము 'పండిట్', మదరాసు. డి. దేశికాచార్యులు, జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

చందా వివరము.

| | |
|---|---|
| రాజపోషకులకు | వారి చిత్తానుసారము. |
| పోషకులు | రు. ౧౦-౦-౦. |
| సహాయులు | ,, ౬-౦-౦ |
| చందాదారులు | ,, ౩-౦-౦. |

విద్యార్థులకు గాని యెవ్వరికి గాని చందా తగ్గించుటను వలను పడదని యిదివరకె తెలుపబడెను. కాన అందునకై ఎవ్వరును వ్రాయకుందురు గాక!


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


**V. P.** *Rs.* *As.*

**To M. R. Ry.**

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.